# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

''కిష్టమ్మా! గోపాల బాలా కిష్టమ్మా!
నందా కుమారుడంట! నవనీత చోరుడంట!
నారీజన రక్షకుడంట! నను బ్రోవ వచ్చెనంట!
కిష్టమ్మా! హరీలోరంగ హరి! గోపాల బాలా...''

ఒక చేత్తో చిడతలు వాయిస్తూ, రెండో చేతిలో పెద్ద విసనకర్ర పట్టుకొని, తల మీద గుమ్మిడి పండు ఆకారంలో ఉన్న రాగి పాత్ర పెట్టుకొని, నుదుట పట్టెనామాలతో ఉన్న వ్యక్తి పోర్టికోలో నిల్చుని పాడడం వామనమూర్తి చూసి ముఖం చిట్లించి చెవి దగ్గర పెట్టుకొని వింటున్న సెల్ ఫోన్‌ని ఆఫ్ చేసేడు.

''స్టాపిట్! బ్లడీ న్యూసెన్స్! ఎవర్నువ్వు? ఏమిటీ గోల?'' అని కసిరేడు.

''తప్పుబాబూ! అలా తూలనాడకూడదు! అతడు హరి భక్తుడు రంగదాసు!'' అని అతడి రాగిపాత్రలో పావుశేరు బియ్యం రూపాయి నాణెం వేసింది వామన మూర్తి తల్లి కామాక్షమ్మ.

''కృష్ణార్పణం!'' అంటూ వెళ్లిపోయాడు రంగ దాసు.

''ఓహో! ఇదంతా నీ నిర్వాకమా అమ్మా! నీలాంటి అమాయకులు ఉండబట్టే ఇలాంటి లేజీఫెలోస్ దేశంలో లక్షల సంఖ్యలో తయారవుతున్నారు. ఈజీవే ఆఫ్ లివింగ్! కష్టపడి పని చెయ్యడానికిష్టపడరు. చూడు వాడికేలోపం ఉంది? కన్నొంకరా కాలొంకరా? నా వయసువాడే కదా? ఏదైనా కూలి చేసుకొని జీవించొచ్చు కదా! ఇలా ఊరి మీదపడి దండుకోవడమెందుకు?'' అని రుసరుసలాడుతూ కారెక్కి వెళ్లిపోయాడు.

వామనమూర్తి వయస్సు 30 సంవత్సరాలు. చక్కటి పర్సనాల్టీ. సాఫ్ట్‌వేర్ బిజినెస్ చేస్తున్నాడు. మంచి తెలివైనవాడు. స్వశక్తితో పైకొచ్చాడు. అమెరికాలో ఐదు సంవత్సరాలు జాబ్ చేసి లక్షలు ఆర్జించుకొని వచ్చి స్వదేశంలో సొంత వ్యాపారం పెట్టేడు. ప్రతి మనిషి కష్టపడి



పని చెయ్యాలన్నదే అతడి సిద్ధాంతం! యాచకులన్నా, విరాళాలు, చందాలు పోగుచేసేవారన్నా అసలు కిట్టదు. అటువంటి వారిని దరికి రానివ్వడు. గుళ్లు, గోపురాలు, పూజలు, నోములు, వ్రతాలు లాంటివేవీ నమ్మడు. దాన ధర్మాల జోలికి పోడు. ఇటువంటివన్నీ ప్రజలలో సోమరితనాన్ని పెంచే సాధనాలని అతడి భావన. ఈ భావాలు అతనికి నాస్తికత్వం వల్ల వచ్చినవి కావు. స్వానుభవంతో ఏర్పరుచుకున్న ఉద్దేశాలు.

కామాక్షమ్మ సోమసుందరంల ఏకైక సంతానం వామన మూర్తి. కొడుకు బాల్యం నుండీ విపరీత ధోరణులు ప్రదర్శించడంతో వారు ఎంతో మనోవేదన చెందేరు. వామనమూర్తి అందరిలా తోటి పిల్లలతో కలిసి మెలిసి ఆడుకునేవాడు కాడు. ఎవరితోనూ స్నేహంగా మెలిగే వాడు కాదు. అయితే ఎంతో చురుకుగా ఉండేవాడు. పర్వదినాలలో తల్లిదండ్రుల బలవంతాన వారి వెంట దేవాలయానికి వెళ్లేవాడు. గుడి ముందు వీధి పొడుగునా రోడ్డు కిరువైపులా బారులుగా కూర్చున్న ముష్టివారిని చూసి అసహ్యించుకునేవాడు. వారిలో అన్ని వయస్సుల వారు ఆడుక్కోవడం చూసి నివ్వెరపోయేవాడు. దానధర్మాల పేరుతో మనవారు తయారు చేసిన సోమరులు వీరు అనే భావన వామనమూర్తి మనస్సులో నాటుకుని బలపడింది.

కష్టపడి పనిచేసే కూలివాడికి రూపాయి అదనంగా ఇవ్వడానికి అరగంటసేపు బేరమాడుతారు. మండుటెండలో చెమటలు చిందిస్తూ రిక్షా లాగేవాడికి పావలా డబ్బులు ఎక్కువ ఇవ్వనిరాకరిస్తారు. అదే దేముడి పేరు చెప్పి చందాలు, విరాళాలు పోగుచేసేవారికి పోటీలు పడి పదులు వందలు అందజేస్తారు. ఇదీ వామనమూర్తి మనస్సులో నాటుకుపోయిన అభిప్రాయం.

కొడుకు మదిలో దైవభక్తిని నాటాలని, దానధర్మాల వేపు వాడి మనసు మళ్లించాలని సోమసుందరం, కామాక్షమ్మలు ఎన్నో ప్రయత్నాలు చేసి విరమించుకున్నారు. ఏమాత్రం ప్రయోజనం లేకపోయింది.

చదువుకునే రోజుల్లో వామనమూర్తి చదువు తప్ప మరేధ్యాస పెట్టుకోలేదు. మొదటి నుంచీ చదువుల్లో ఫస్ట్‌ర్యాంకు తెచ్చుకుంటూ పోస్ట్‌గ్రాడ్యుయేట్‌లో గోల్డ్ మెడల్ సాధించేడు. చదువు పూర్తయిన వెంటనే ఫారిన్‌లో మంచి జాబ్ వచ్చింది. నీరజను పెళ్లిచేసుకొని విదేశాలకు వెళ్లి లక్షల డాలర్లు ఆర్జించి తెచ్చేడు. స్వదేశం తిరిగొచ్చి సొంత బిజినెస్ పెట్టేడు. చక్కటి బంగ్లా కట్టించాడు. ఇప్పటికీ కొడుకు ధోరణిలో ఏమాత్రం మార్పు కనిపించనందుకు కామాక్షమ్మ విచారించి వాడు వెళ్లినవేపు చూస్తూ నిల్చుంది.

''ఏవిటి అత్తయ్యా? ఏం జరిగింది?'' అంటూ నీరజ తన ఏడాది కొడుకు వివేక్‌ని ఎత్తుకొని వచ్చింది.

''ఏం ఉందీ! రోజూ ఉన్న భాగోతమే!'' అంది కామాక్షమ్మ నవ్వుతూ.

''అదే అత్తయ్యా! వీళ్లు పని కట్టుకొని మీ అబ్బాయి ఆఫీసుకి వెళ్లే టైమ్‌లోనే వస్తారు. ఒక క్షణం ముందైనా రారు వెనుకైనా రారు'' అంది నొచ్చుకుంటూ.

''పోనీలేమ్మా! పాపం వాళ్లకేం [illegible] శిన గడియారం కట్టుకొని తిరగరు కదా! మనమే కాస్త సర్దుకుపోవాలి మరి!'' అంది.

'అత్తగారిని చూసి నేర్చుకోవల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి అనుకుంది. ఆవిడకున్న సహనం, ఓర్పు, అన్నిటికీ సర్దుకుపోయే మనస్తత్వం లాంటివి తానూ అలవర్చుకోవాలి' అనుకుంది నీరజ.

నీరజ పోస్ట్‌గ్రాడ్యుయేట్. భర్తతో అమెరికాలో ఆమె కూడ జాబ్ చేసింది. ఆమె సంపాదన ఖర్చు వగైరాలలో భర్త ఏనాడూ జోక్యం చేసుకోలేదు. అందువల్ల ఆమె తన సొమ్ము అత్తమామల అవసరాలకు, దానధర్మాలకు ఖర్చు చేస్తోంది. అది ఆమెకు ఎంతో తృప్తినిస్తోంది.

వామనమూర్తి కొడుకు వివేక్ తండ్రి వలె మంచి తెలివైనవాడు. బుద్ధిమంతుడు. వాడికన్నీ తల్లి గుణాలు అలవడ్డాయి. పై చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లి చదువు పూర్తిచేసుకొని అక్కడే మంచి జాబ్ సంపాదించాడు. మేరేజ్ చేసుకొని వెళ్లి అక్కడే సెటిల్ అయ్యాడు. ఏడాదికోమారు వచ్చి తల్లిదండ్రులను చూసి వెళ్తున్నాడు.

''డాడీ! మీ సంపాదనలో నాకు పైసా కూడ అక్కర్లేదు. మీ సంపాదన మీరు మీ ఇష్టం వచ్చిన రీతిలో వినియోగించుకోండి!'' అని చెప్పేడు.

అంతేకాదు బిజినెస్ చాలించి తల్లిదండ్రులను తనతో వచ్చేయమని ఎన్నోపర్యాయాలు చెప్పేడు. అందుకు వామనమూర్తి ఇష్టపడలేదు.

అత్తమామలు పోయిన తరువాత నీరజ ఎంతో మనోవ్యధకు గురైంది. అడుగడుగునా ఆమెకు వారి జ్ఞాపకాలే! వారి ఆప్యాయత, అనురాగం, అభిమానం తలుచుకుంటూ వారు లేని లోటు తట్టుకోలేకపోతోంది. వామనమూర్తి భార్య మనోవేదనను గుర్తించలేదు. ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకోలేకపోయాడు. నీరజ శాశ్వతంగా అత్తమామల వద్దకు చేరుకుంది.

తల్లి అంత్యక్రియలకు వచ్చిన వివేక్ మరలా తండ్రిని తనతో వచ్చేయమని చెప్పేడు. 'ఒంటరిగా ఉండడం మంచిది కాదని' చెప్పేడు.

వామనమూర్తి వినలేదు. మొండి పట్టు విడనాడలేదు.

భార్య పోయిన ఆరుమాసాలకు కాని వామనమూర్తికి ఒంటరితనం గురించి తెలిసిరాలేదు. 'సమయానికి అన్నీ సమకూర్చడానికి ఇంట్లో నౌకర్లున్నారు! నాకేంటి?' అనుకున్నాడు మొదట్లో. అయితే ఆ ఆలోచన ఎంత తప్పో ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నాడు.

వామనమూర్తి తల్లిదండ్రులు పోయిన తరువాత అతడి నైజం తెలిసిన బంధువులు, చుట్టాలు ఎవరూ రావటంలేదు. అతనికి స్నేహితులు లేరు. వామనమూర్తి క్రమంగా ఏదో తెలియని ఆవేదన, దిగులుకు లోనయ్యాడు. ఒంటరితనం కుంగదీస్తోంది.



## పాలు-నీళ్లు

''కాస్త మంచినీళ్ళు ఇవ్వమంటే పాలు ఇచ్చావేం?'' ఆశ్చర్యంగా భార్యని అడిగాడు సుబ్బారావు.

''దాంట్లో అన్నీ నీళ్ళే ఉన్నాయిలెండి'' అంది విసుగ్గా సునీత.

**- వి.శ్యామ్‌కుమార్** (బీదర్)

## డాన్స్

''మా అమ్మాయికి 'డాన్స్ డాన్స్' పోటీలో ఈ కప్పు ఇచ్చారు చూడరా'' అన్నాడు గొప్పగా సుబ్బారావు నౌకరుతో.

''రికార్డింగ్ డాన్స్ చేసిందని మా ఇంటి పక్క అమ్మాయిని జైల్లో పెట్టేసారే మరీ'' అన్నాడు ఆశ్చర్యపోతూ నౌకరు.

## వివరాలు

జనాభా లెక్కలు రాస్తూ ఓ ఇంటికెళ్లాడు సుబ్బారావు.

అక్కడ తీరిగ్గా సోఫాలో పడుకుని టీవీ చూస్తున్న ఒకామె కనబడింది.

''వివరాలు చెబుతారా రాసుకుంటాను'' అనడిగాడు.

''ముసలోళ్లిద్దరూ ఓల్డేజ్ హోమ్‌లోనూ, అమ్మగారు, అయ్యగారు ఆఫీసులోనూ, అమ్మాయిగారు హాస్టల్‌లోనూ, సంటోడు క్రచ్‌లోనూ ఉన్నారు'' చెప్పిందామె.

''ఇంతకీ మీరెవరు?'' అనుమానంగా అడిగాడు సుబ్బారావు.

''నేనీ ఇంటి పనిమనిషినిలెండి'' అందామె గర్వంగా.

**- జి.వి.ఎస్.నాగేశ్వరరావు** (కొమ్మాది)



ఒకరోజు కేజువల్‌గా టీ.వీ.లో ప్రసారమవుతున్న సీతాపతిరావు ఆధ్యాత్మిక ప్రసంగం విన్నాడు. అది వామనమూర్తిని ఎంతో ప్రభావితం చేసింది. సీతాపతి రావు, వామనమూర్తి క్లాస్‌మేట్. సీతాపతిరావు ఫిలాస ఫీలో పిహెచ్‌డీ చేసి ప్రొఫెసర్‌గా జాబ్ చేసి రిటైర య్యాడు. ఆధ్యాత్మిక ఉపన్యాసాలిస్తాడు. అది అతని ప్రవృత్తి.

వామనమూర్తి తనను వెదుక్కుంటూ ఇంటికి రావ డంతో సీతాపతిరావు ఎంతో ఆశ్చర్యపోయేడు. వామన మూర్తి నాస్తికుడన్న విషయం తెలుసు. అటువంటి వాడు ఇంటికి వచ్చి ఆధ్యాత్మిక విషయాలు తెలుపమన డంతో సీతాపతిరావు మొదట తన చెవులను నమ్మలేకపో యాడు.

వామనమూర్తి భార్య పోయిన విషయం విని సాను భూతి తెలిపేడు.

''మానవుడికి భార్య, పిల్లలు, ఇల్లు, వాకిలి, సిరిసం పదలు, పశుసంపద వగైరాలన్నీ గత జన్మ ఋణాను బంధ రూపేణ సంక్రమిస్తాయి. ఆ ఋణం తీరిన వెంటనే అవి పోతాయి. ఈ విషయం గుర్తుంచుకొని దిగులు చెందకూడదు'' అని చెప్పి ఊరడించేడు.

''ఏదో అదృశ్యశక్తి ఈ విశ్వాన్ని నడిపిస్తున్న విషయం అందరికీ తెలుసు. ఆ అదృశ్య శక్తి భగవంతుడు. సత్యం, శివం, సుందరం భగవంతుడి మూర్తులుగా భావించి మానవుడు ఆరాధిస్తున్నాడు. ఆ రూపాన్ని దర్శించాలని, ఆయన ప్రేమకు పాత్రుడవ్వాలని, ఆయన సాన్నిధ్యం పొందాలని తపనపడుతున్నాడు. అందుకు అవసరమైన మార్గాలను అన్వేషిస్తున్నాడు. భగవంతుడిని సాకారంగాను, సగుణంగాను చిత్రించు కొని తన గోడు పదే పదే విన్నవించుకుంటున్నాడు. ఇదీ మానవనైజం!

భగవద్గీత, సుందరకాండ పారాయణ, పురాణ కాల క్షేపం, పూజలు, నోములు, వ్రతాలు, శ్రీచక్ర ఉపాసన, ఆంజనేయ ఉపాసన, తీర్థయాత్రలు మొదలగు సంప్ర దాయ భక్తిమార్గాలవల్ల మోక్షం లభిస్తుంది.

వీటన్నిటినీ మించిన మోక్ష మార్గం దానధర్మాల వల్ల లభిస్తుంది. అన్నదానం, జలదానం, వస్త్రదానం మొద లైనవి. అన్నార్తులకు పట్టెడు అన్నం పెట్టడం ఎంతో పుణ్యం! అన్నమువల్ల ప్రాణరక్షణ జరుగుతుంది. అందుకే మనవాళ్లు శుభకార్యాలలోను అశుభకార్యా ల్లోనూ అన్నదానం జరిపిస్తారు.

వామనమూర్తీ! మానవుడు జీవితాంతం కష్టించి సంపాదించిన ధనం అతడు చనిపోయిన తరువాత ఇంటిలోనే ఉండిపోతుంది. బంధుమిత్రులు శ్మశానం వరకూ వచ్చి ఉండిపోతారు. అయితే అతడు చేసిన పాపపుణ్యాలు అతడిని వెన్నంటి ఉంటాయి. అందు వల్లే పుణ్యకార్యాలు చెయ్యాలన్నారు. అంతేకాదు. ఈ జన్మలో ధనం ఉండి దానధర్మాలు చెయ్యకుంటే మరు జన్మలో దరిద్రుడుగా పుడతాడు. దారిద్ర్యం వల్ల పాపపు పనులు చేయవలసి వస్తుంది. ఆ పాప కర్మ అనుభవించడానికి తిరిగి దరిద్రుడుగా జన్మించి మరిన్ని పాపపు పనులు చేయాల్సి వస్తుంది'' అన్నాడు సీతాపతిరావు.

వామనమూర్తికి అతడి మాటలు ఎంతో ఊరట కల్గిం చాయి.

సీతాపతిరావుకు ధన్యవాదాలు తెలిపి తిరిగి వచ్చాడు వామనమూర్తి. వారం రోజులు గడిచింది. ఒకరోజు ఉదయం వామనమూర్తి జబ్బుమీద చర్రుమని మండ డంతో కళ్లు తెరిచాడు. చుట్టూ అరడజను మంది వ్యక్తులు అతనివైపు ఆత్రుతగా చూడడం గమనిం చాడు.

''ఎవరు మీరు? ఏమైంది నాకు?'' అంటూ లేవబో యాడు.

''వామనమూర్తిగారూ! ప్లీజ్ ఓ పదినిముషాలు లేవ కండి! మీరు ఈ ఆశ్రమం ముందు లో బి.పీ.వల్ల మైకం వచ్చి పడిపోయారు. అది వీరు గమనించి లోనికి తీసు కొనివచ్చి నాకు తెలియజేసేరు. ఇప్పుడే నేను మీకు ఇంజక్షన్ చేసేను.'' అన్నాడు డా. దయానంద్ మెడి కల్ బాక్స్ సర్దుకొని.

''నేను మీకు తెలుసా డాక్టర్!'' అన్నాడు వామన మూర్తి.

''తెలుసు సార్.. అవునూ మీరు కారు లేకుండా ఇటు ఇంతదూరం ఎందుకొచ్చారు?'' అన్నాడు.

''అదా మార్నింగ్ వాక్‌కి. ఇదివరకు ఎన్నడూ ఇటు రాలేదు. రోజూ పెవిలియన్ వేపు వెళ్లేవాడిని. అనుకో కుండా ఈరోజు ఇటువచ్చాను. ''మీ ఫీజు..?'' అంటూ జేబులోంచి పర్సు బయటకు తీసేడు.

''నో థాంక్స్. నేను ఈ వృద్ధాశ్రమవాసులకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నాను. ఏదో మానవసేవ! ప్రస్తుతం మీరు వారి గెస్ట్! మీరు పది నిముషాలు రెస్ట్ తీసుకొని ఇంటికి వెళ్లిపోవచ్చు'' అంటూ వెళ్లిపో యాడు.


తనకు సహాయం చేసి ఆదుకున్న ఆశ్రమవాసులకు కృతజ్ఞతలు చెప్పేడు. వారి కోరిక మేరకు ఆశ్రమము అంతా తిరిగి చూసి చివరగా వారి ప్రార్థనామందిరంలో అడుగుపెట్టేడు. అక్కడ ఒక తిన్నెపైన కృష్ణుడి విగ్రహం, దానికి ఒక ప్రక్క నీరజ ఫోటో మరొక ప్రక్క సోమసుందరం, కామాక్షమ్మల ఫోటోలు పూలమాలలు వేసి ఉండడం చూసేడు.

''పుణ్యాత్మురాలు నీరజమ్మగారే సారూ ఈ ఆశ్రమం కట్టించి ఏ ఆధారం లేని మాలాంటి పదిహేను మంది ముసలివాళ్లకు ఏలోటూ రాకుండా భోజన వసతి, అన్ని సదుపాయాలు ఏర్పాటుచేసేరు'' అన్నారు వారు చేతులు జోడించి.

'ధర్మే త్వయా ఏషా నాతి చరితవ్య' అన్న మామగారి మాటలకు 'నాతి చరామి!' అని తను చేసిన ప్రమాణం వామనమూర్తికి గుర్తొచ్చి వెంటనే కర్తవ్య పాలనకు ఉప క్రమించేడు.

*

## గోళ్ళు



కాస్త గోళ్ళు పెరిగితే పిల్లల్ని కోప్ప డతాం. ఏంటా గోళ్ళు పెంచడం అని. అయితే పూనేలోని శ్రీధర్ చిల్లాల్ అనే ఓ వ్యక్తి ఇరవై ఫీట్ల, ఒక ఇంచ్ గోళ్ళు పెంచి రికార్డు సృష్టించాడుట. తన ఎడంచేతి వేళ్ళ గోళ్ళని 1952 నుండి పెంచడం మొదలెట్టాడుట. అంటే సుమారు యాభై రెండేళ్ళ నుండి కష్టపడి పెంచా డన్నమాట. ఇతను ప్రతిరోజూ ఈ గోళ్ళని బ్రషింగ్ చేస్తాడుట. డెట్టాల్‌తో క్లీన్ చేస్తాడుట. బోరిక్ యాసిడ్ ఉపయోగిస్తాడు కూడా. ఓ జిప్ వున్న బ్యాగ్‌లో ఈ గోళ్ళని జాగ్రత్త చేస్తాడు. ఈ మధ్య లాస్ యాంజిల్స్ వెళ్ళినపుడు అక్కడి ప్రజలు ఓ ఎగ్జిబిషన్ పెట్టిమరీ ఇతని గోళ్ళని తిల కించడానికి వచ్చేవారుట. అతని భార్య షేవింగ్ చేసుకునేపుడు, స్నానం చేసేపుడు, ముఖం కడు క్కునేపుడు ఇతని గోళ్ళని పట్టుకుని, చక్కగా కోపరేట్ చేస్తుందిట. అయితే అతను ఫస్ట్‌టైం అమెరికా వెళ్ళినపుడు కస్టమ్స్ వాళ్ళు ఇతని గోళ్ళ బ్యాగ్‌ని పరీక్షిస్తూ ఇదేమిటని ప్రశ్నించి, నమ్మకం కుదరక ఎక్స్‌రే తీసి చూసి నివ్వెరపోయారట. నిద్రపోతున్నపుడు కూడా అరగంటకోసారి లేచి తన గోళ్ళని చెక్ చేసుకుంటాడుట. భార్య ఎడమ వైపు పడుకుని కాపలాగా వుంటుందిట. అనుకుం టాంగానీ, పేరు డిఫరెంట్‌గా రావాలని చాలా మంది ప్రయత్నిస్తూంటారన్నమాట!

## విషపురుగు వింత

టరానట్లయిబుల్ బేయింగ్ అనే ఆఫ్ఘనిస్తాన్ వ్యక్తి ఈమధ్య ఓ విష పురుగుని పదిహేను సెకండ్ల పాటు తన నోట్లో వుంచుకుని, తర్వాత బయ టకు తీసి పలువురుని ఆశ్చర్యపరిచాడుట. అద సలే విషపు పురుగు. కుడితే మటాషే! అయినా అతనెలా వుంచుకోగలిగాడనేదే విచిత్రం.

\- ప్రియ

